తాజా మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసిన పోలీసులు

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సర్పంచ్‌ల సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు జిల్లెల వెంకట్‌రెడ్డి

నందిగామ, ఆగస్టు 2 : పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సర్పంచ్‌ల సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు, నందిగామ మాజీ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్‌ల సమస్యలపై సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కమిటీ శుక్రవారం సచివాలయం ఎదుట నిరసన చేపట్టాలని పిలుపునివ్వడంతో అలర్ట్ అయిన పోలీసులు తాజా మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు గోవిందు అశోక్, జట్ట కుమార్, నర్సింహులు, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విఠల్, రాజు, శ్రీను, సములయ్య ఉన్నారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్పంచ్‌లు అప్పులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను చేపట్టారని.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలల గడుస్తున్నా పట్టించుకోవడంలేదన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్ : పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని శుక్రవారం మాజీ సర్పంచ్‌లు సచివాలయం ఎదుట తలపెట్టిన నిరసన దీక్షను పురస్కరించుకుని మండలానికి చెందిన మాజీ సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, తులసీరాంనాయక్, సాయిలు, భూనాథ్‌నాయక్‌ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు.

సర్పంచ్‌లను ఆదుకోవాలి

ఆమనగల్లు : పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి మాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలని మాజీ జడ్పీటీసీ నేనావత్ అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ముందుగా మండల పరిషత్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర సచివాలయం ఎదుట నిర్వహించనున్న శాంతియుత నిరసనకు బయలుదేరిన మాజీ ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకుని ఠాణాకు తరలించగా వారు అక్కడ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరిత, మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, సర్పంచులు సోనా, కేతావత్ శోభ, యాదయ్య, లక్ష్మణ్, బీఆర్‌ఎస్ నా యకులు బాలస్వామి, శ్రీను, వెంకట్‌రెడ్డి, అల్లాజీ, వెంకటేశ్, రమేశ్‌నాయక్, యాదయ్య, భాస్కర్, ఆనంద్, అల్లాజీ, జంగయ్య, రాము, సోమ్లా, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి సహకరించాలి

చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న ఆర్‌అండ్‌బీ డీఈఈ రవీందర్‌కుమార్

ఆర్‌అండ్‌బీ డీఈఈ రవీందర్‌కుమార్

కొత్తూరు, ఆగస్టు 2 : కొత్తూరు వై జంక్షన్ నుంచి దర్గా వరకు చేపట్టిన నూతన రోడ్డు నిర్మాణానికి వ్యాపారులు సహకరించాలని ఆర్‌అండ్‌బీ డీఈఈ రవీందర్‌కుమార్ సూచించారు. రోడ్డు విస్తరణలో భాగంగా వ్యాపారులు, గ్రామ పెద్దలతో కొత్తూరు మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్య నుంచి రోడ్డు కోసం ఇరువైపులా కనీసం 75 ఫీట్ల స్థలం కావాలని.. అందులో ఇరువైపులా డ్రైనేజీ, డివైడర్‌ను నిర్మిస్తామని చెప్పారు. కాగా జడ్పీహెచ్‌ఎస్ ప్రహరీని అనుకుని ఏర్పాటైన డబ్బాలతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. పలువురు పుట్‌పాత్ వ్యాపారులు మాట్లాడుతూ ఆ డబ్బాలను నమ్ముకునే జీవిస్తున్నామని..తమకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే రోడ్డును నిర్మించాలన్నారు. పలువురు మున్సిపాలిటీ పెద్దలు మాట్లాడుతూ వ్యాపారులకు నష్టం జరుగకుండా రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

పుట్‌పాత్ వ్యాపారులు సహకరిస్తేనే..

విశాలమైన రోడ్డు నిర్మించాలంటే పుట్‌పాత్ వ్యాపారులు సహకరించాలని.. రోడ్డుపై ఏర్పాటైన డబ్బాలను తొలగించుకుంటే రోడ్డు విస్తరణ జరుగడం కష్టమన్నారు. కొత్తూరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో జన సందోహం ఎక్కువగా ఉన్నదని..అందువల్ల 75 ఫీట్ల రోడ్డుకు బదులు ఇరువైపులా 50 ఫీట్ల రోడ్డు నిర్మిస్తే ఇబ్బందులు వస్తాయన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

చేవెళ్ల రూరల్, ఆగస్టు 2 : పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆమె మున్సిపాలిటీలోని రెండో వార్డులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌తో కలిసి ఆమె ఇంటింటికీ తిరిగి పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి, పూల కుండీలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ

తుర్కయాంజాల్: ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ సునీల్ అన్నారు. శుక్రవారం కమ్మగూడ 18వ వార్డులో ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఆయన వార్డు పరిధిలోని పలు కాలనీల్లో తిరిగి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది దోమల నివారణ మందును పిచికారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వార్డు ఆఫీస ర్లు, ఆశ వర్కర్, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ

రజకుల సమస్యలు పరిష్కరించాలి

పెద్దఅంబర్‌పేట, ఆగస్టు 2 : రజకుల సమస్యలు పరిష్కరించి, వారిని ఆదుకోవాలని తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య ప్రతినిధులు కోరారు. మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులో శుక్రవారం తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ముఖ్య నాయకుల సమావేశం కేతరాజు నర్సింహ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రవీంద్రాచారి హాజరై.. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ, జిల్లా నాయకులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారిని ఆదుకోవాలన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది రజకులు ఉన్నారని, రజక ఫెడరేషన్‌కు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని, పాలకమండలి ఏర్పాటుచేయాలని కోరారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడంతోపాటు ట్యాంక్‌బండ్‌పై ఐయిలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్లు నిండిన రజక వృత్తిదారులకు 4 వేలు పింఛన్ మంజూరు చేసి, ధోబీఘాట్లను పరిరక్షించి, మౌలిక వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు ఎల్లయ్య, భిక్షపతి, సైదారావు, నరసింహ, నరసింహ పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

రంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి పద్మజారమణి

చంద్రాయన్‌గూడలో తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ స్రవంతి

యాచారం, ఆగస్టు 2 : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని రంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి, మండల స్పెషల్ ఆఫీసర్ పద్మజారమణి అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. చౌదర్‌పల్లి గ్రామంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. నర్సరీలోని మొక్కలు, ఉద్యానవన తోట, ఇటీవల నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. యాచారంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించి, తల్లి పాల ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 7 వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. గర్భవతులు, బాలింతలు, శిశువులు, చిన్నపిల్లల మనుగడ, పోషణ, అభివృద్ధి అంగన్‌వాడీల బాధ్యత అని అన్నారు. తల్లిపాలు నవజాత శిశువులను అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని.. రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయన్నారు. మండలంలో నాటిన ప్రతి మొక్కనూ కాపాడాలని.. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని లేకుంటే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఆమెవెంట ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, టీచర్లు ఉన్నారు.

తల్లి పాలతోనే ఆరోగ్యం

కడ్తాల్ : తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శబరి, సరశాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని ముద్విన్, కడ్తాల్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జ్ఞానేశ్వరి, భాగ్య, యాదమ్మ, మంగమ్మ, సునీత, కిష్టమ్మ, హంస, పద్మ పాల్గొన్నారు.

రంగాపూర్‌లో..

నందిగామ : మండలంలోని రంగాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పిల్లలు, తల్లులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాట్కో ట్రస్ట్ మేనేజర్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, ఏఎన్‌ఎం రేణుక, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, సుజాత, సంతోష, మహేశ్వరి, శోభ తదితరులు పాల్గొన్నారు.

చంద్రాయన్‌గూడలో..

మండలంలోని చంద్రాయన్‌గూడ గ్రామంలో శుక్రవారం మండల వైద్యాధికారిణి స్రవంతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీలో మహిళలకు తల్లి పాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సునీత, ఉమారాణి, రాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ మున్సిపాలిటీలో..

షాద్‌నగర్ టౌన్ : తల్లిపాలు బిడ్డకు ఎంతో అవసరమని షాద్‌నగర్ ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ రతన్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో బిడ్డ సం పూర్ణ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటమ్మ, అంగన్‌వాడీ టీచర్లు భారతి, మల్లమ్మ, హెల్పర్ స్వరూప, ఏఎన్‌ఎం, కాలనీవాసులు పాల్గొన్నారు.

పొద్దటూర్‌లో..

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి మండలంలోని పొద్దటూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. శుక్రవారం వైద్యులు, సిబ్బంది గర్భిణులు, బాలింతలకు తల్లి పాల ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

-మున్సిపల్ చైర్మన్ నరేందర్

శిక్షణ పొందేందుకు వచ్చిన వారితో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న

షాద్‌నగర్ టౌన్, ఆగస్టు 2: క్షయవ్యాధి నిర్మూలన అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ నరేందర్ అన్నారు. జిల్లా క్షయ నిర్మూలన కార్యక్రమం, టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న సమక్షంలో టీబీ అంబాసిడర్లు, స్వయం సహాయక బృందాల రిసోర్స్ పర్సన్లకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి అంటువ్యాధి అని, దీనిపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో క్షయవ్యాధి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టీబీ అలర్ట్ ఇండియా ప్రతినిధులు పురుషోత్తం, వినోద్, ఎన్‌టీఈపీ రవికుమార్ పాల్గొన్నారు.

వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తాం

షాద్‌నగర్ మున్సిపాలిటీలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ నరేందర్ అన్నారు. మున్సిపాలిటీలోని 4వ వార్డును శుక్రవారం కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులోని సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌బాబు, పర్యావరణ ఇంజినీర్ సాయిబాబా, సిబ్బంది యా దయ్య, చెన్నకేశవులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 15వ వార్డులో సీసీ రోడ్డు, అంతర్గత మురుగుకాల్వ నిర్మాణ పనులను శుక్రవారం కౌన్సిలర్ యాదగిరితో కలిసి మున్సిపల్ చైర్మన్ నరేందర్ ప్రారంభించారు. మున్సిపల్ సాధారణ నిధుల నుంచి సీసీరోడ్డుకు రూ.10 లక్షలు, అంతర్గత మురుగు కాల్వ నిర్మాణానికి రూ. 5 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, స్థానికులు శ్రీశైలం, రవికుమార్, పోచయ్య, అంజి, నరేశ్, శ్రీను, వినోద్, వినయ్, సురేశ్, కుమార్, రాములమ్మ, అమృత, యాదమ్మ, మమత, గీత పాల్గొన్నారు.

మాదిగల 30 ఏండ్ల కల సాకారమైంది

ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు శంకర్‌రావు మాదిగ

ఆమనగల్లు–శ్రీశైలం జాతీయ రహదారిపై బాణసంచా కాల్చుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మొయినాబాద్, ఆగస్టు 2 : మాదిగల 30 ఏండ్ల కల సాకారం అయ్యిందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు శంకర్‌రావు మాదిగ అన్నారు. సుప్రీం తీర్పును హర్షిస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు మహేందర్‌మాదిగ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండల కేంద్రంలో హైదరాబాద్..బీజాపూర్ జాతీయ రహదారిపై విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణకు ప్రధాని మోదీ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో గత 30 ఏండ్లుగా చేసిన పోరాటం నేడు నెరవేరిందన్నారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, భిక్షపతి భాస్కర్, ప్రవీణ్, మల్లికార్జున్, సంజయ్, ప్రవీణ్‌కుమార్, ప్రశాంత్, రాజు, శ్రీనివాస్, రజినీకాంత్, మధు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

ఆమనగల్లు : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు మల్లేశ్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును హర్షి స్తూ శుక్రవారం ఆమనగల్లు మండల కేంద్రం లో మల్లేశ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ర్యాలీగా హైదరాబాద్ –శ్రీశైలం జాతీయ రహదారికి చేరుకొని భారీగా బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏండ్లపాటు జరిగిన ఈ పోరాటంలో అంతిమంగా న్యాయమే గెలిచిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదయ్య, జానయ్య, మైసయ్య, సాయిలు, అల్లాజీ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మహేశ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకిరణ్‌మాదిగ నాయకులు కిరణ్, శంకర్, రమేశ్, ప్రసాద్, రవీందర్, అల్లాజీ, కృష్ణయ్య, మహేశ్, శ్రీశైలం, యాదయ్య, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆరుట్లలో ..

మంచాల : ఎస్సీ వర్గీకరణ అవసరమని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై శుక్రవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహ, భాస్కర్, యాదయ్య, నరేందర్, శీను, కృష్ణ, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ లో ..

కడ్తాల్ : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం చారిత్రాత్మకమని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, లక్ష్మయ్య, కృష్ణ, వెంకటేశ్, అంజి, దాసు, శంకర్, మహేశ్, కృష్ణ, కుమార్, రమేశ్, అశోక్, శ్రీను, సురేశ్, శ్రీకా ంత్, రామకృష్ణ, శ్రీశైలం, వేణు, శివ, సాయి, మణికంఠ, జంగయ్య, మురళీ రాజు పాల్గొన్నారు.

‘స్వచ్ఛదనం-పచ్చదనం’ను సక్సెస్ చేయాలి

ఆదిబట్ల, ఆగస్టు 2 : స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5 నుంచి 9 వరకు జరుగుతుందన్నారు. శుక్రవారం ఆయన ఆదిబట్ల మున్సిపాలిటీలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో చెత్తాచెదారాన్ని తొలగించాలని.. మొక్కలు నాటడంతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చడం, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రా ల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మున్సిపల్ ఇంజినీర్ వీరాంజనేయులు, మున్సిపల్ మేనేజర్ రమేశ్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేటగాళ్లకు దేహశుద్ధి..పోలీసులకు అప్పగింత

మంచాల, ఆగస్టు 2: అడవి పందులను వేటాడేందుకు వచ్చిన వారికి ప్రజలు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన మంచాల ఠాణా పరిధిలోని తాళ్లపల్లిగూడలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. మంచాల సీఐ బాబ్యానాయక్ కథనం ప్రకారం..నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని వెంకటాపురానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తాళ్లపల్లిగూడ అటవీ ప్రాంతంలో లైసెన్స్ కలిగి ఉన్న రెండు నాటు తుపాకులతో పందులను వేటాడుతుండగా.. అడవి పక్కనే గొర్రెల కాపరులు జీవాల కోసం మందను ఏర్పాటు చేసుకున్నారు. అయితే వారు జీవాలను చోరీ చేసేందుకు వచ్చారనే అనుమానంతో గొర్రెల కాపరులు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న వారు ముగ్గురు వ్యక్తులను చితకబాది పోలీసులకు అప్పగించారు. పందుల వేటకు వచ్చిన వారిపై గతంలో ఎలాంటి కేసులు లేకపోవడంతో పోలీసులు వారిని మందలించి వదిలిపెట్టారు.

సైకిళ్లపై తిరుగుతూ..పోలీసుల గస్తీ

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు నిరంతరం పనిచేస్తారని మంచాల సీఐ బాబ్యానాయక్ అన్నారు. రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు మండలంలోని ఆరుట్ల, మంచాల గ్రామాల్లో శుక్రవారం పోలీసులు సైకిళ్లపై తిరుగుతూ గస్తీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రజనీకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. -మంచాల ఆగస్టు 2

బీఆర్‌ఎస్ నాయకుల హౌస్ అరెస్ట్

మండలంలోని సిద్ధాపూర్ గ్రామ బీఆర్‌ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి.. మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటీ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేయాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిరసనలు తెలిపేందుకు సిద్ధమైన బీఆర్‌ఎస్ నాయకులను కొత్తూరు పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో మాజీ ఎంపీటీసీ బాలయ్య, శీను, నరసింహ, ఐలయ్య , వెంకట య్య తదితరులున్నారు. -కొత్తూరు, ఆగస్టు 2

వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

విద్యుత్తు వినియోగదారుల సమస్యలను అధికారులు పరిష్కరించాలని విద్యుత్తు శాఖ ఎస్సీ కరుణాకర్‌బాబు అన్నారు. శుక్రవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని ఇబ్రహీంపట్నం విద్యుత్తు శాఖ డీఈ కార్యాలయంలో విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి వినియోగదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీఈ యాదగిరి, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. –తుర్కయాంజాల్

బదిలీపై వెళ్లిన కార్యదర్శులకు సన్మానం

మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులుగా సేవలందించి బదిలీపై వెళ్లిన కార్యదర్శులను శుక్రవారం తోటి పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలోని ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో ఏజన్న, కార్యదర్శులు మహేశ్, తిరుపతి, జంగయ్య, శివకుమార్ పాల్గొన్నారు. -మాడ్గుల, ఆగస్టు 2

ఫొటోగ్రాఫర్ల ఆత్మీయ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఫొటోగ్రాఫర్ల ఆత్మీయ సభ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో మండల ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు లింగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న శంషాబాద్ ఎంఎస్ గార్డెన్‌లో ఫొటోగ్రాఫర్ల ఆత్మీయసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మల్లేశ్, యాచారం, కడ్తాల్ మండలాల నాయకులు నరేందర్, విజయ్‌కుమార్, వెంకటేశ్, రాజు, శేఖర్, నవీన్, మధు, హరిబాబు, శ్రీశైలం, భీష్మాచారి, కిరణ్, రబ్బానీ, శివ, నదీమ్, మహేశ్, కృష్ణ, సాయి, బద్రీ, నవీన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. -యాచారం/కడ్తాల్, ఆగస్టు 2

విద్యార్థులకు జేఈ టీకాలు వేయించాలి



విద్యార్థులకు మెదడువాపు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

చేవెళ్ల రూరల్, ఆగస్టు 2 : ప్రతి ఒక్కరూ విద్యార్థులకు మెదడువాపు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని శంకర్‌పల్లి ప్రభుత్వ దవాఖాన డాక్టర్ సుష్మ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి ప్రాథమిక, జడ్పీహెచ్‌ఎస్‌లలో విద్యార్థులకు మెదడువాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం పద్మలత, ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మి, పంచాయతీ బిల్ కలెక్టర్ మల్లేశం, ఆశవర్కర్లు పద్మ, మహేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మగూడ 22వ వార్డులో..

తుర్కయాంజాల్ : మెదడు వాపు వ్యాధి నివారణకు జేఈ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 22వ వార్డులోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు జేఈ వ్యాక్సిన్‌ను వేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రుతి, హెల్త్ సూపర్‌వైజర్ నర్సింహ పాల్గొన్నారు.